## సచివాలయాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ



సచివాలయ భవనాన్ని ఎంపిపి చేతుల మీదుగా ప్రారంభింపజేస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, జనవరి 13 ప్రభాత వార్త : మండలంలోని దంపెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం గ్రామానికి వచ్చిన ఎంఎల్ఏ ఆధ్వర్యంలో రూ. 40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఎంపిపి గుర్రం వనజ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఈఈ లోకన్న, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సాయిమనోహర్, మండల ఇంజనార్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో చిక్కుకున్న దళితుల భూములను రక్షించండి



విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ సంఘం జేపిసి రాష్ట్ర అధ్యక్షులుసాకే హరి

బత్తలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త : మండలంలో కబ్జాధారుల కోరల్లో చిక్కుకున్న దళిత, గిరిజనుల భూములను రక్షించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేపిసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి అధికారులను కోరారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములు, ఇంటిస్థలాలు, స్మశాన వాటికలను కొందరు కబ్జాదారులు ఆక్రమించుకున్నారన్నారు. సాగులో వున్న భూములను సైతం రాజకీయ పలుకుబడి,, డబ్బులతో ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా భూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించే నాధుడే కరువయ్యారన్నారు. 8వ విడత భూపంపిణిలోనైన పేదలైన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు భూములు కోల్పోయిన రైతులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భూ బాధితులు శ్రీకాంత్, పెద్దన్న, వేదవతి, గణేష్, ప్రియాంక, శ్రీనివాసులు, జేపిసి నాయకులు రేకులకుంట రామాంజనేయులు, రామక్రిష్ణ, ప్రతాప్, ఉమా మహేష్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## ఏక కాలంలో 8 ఇళ్లలో చోరీ

### - లక్ష రూఆపయలు విలువచేసే నగదు, సొమ్ము దోచుకెళ్లారు



బీరువాను పగలగొట్టి సొమ్మును దోచుకెళ్లిన దొంగలు

మడకశిర టౌన్, జనవరి 13 ప్రభాత వార్త : ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎనిమిది ఇళ్లలో దొంగలు స్వైర విహారం చేసి లక్ష రూపాయలు విలువ చేసే సొమ్ము నగదును దోచుకెళ్లిన సంఘటన గురువారం రాత్రి మండలపరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మడకశిర మండల పరిధిలోని గంగలవాయిపాళ్యం గ్రామంలో గురువారం రాత్రి ఆనవాయితీగా వస్తున్న ప్రతి ఏట నిర్వహించే దేవి నాటక ప్రదర్శన జరిగింది. ఈ నేపథ్యంలోనే గంగలవాయి పాళ్యం గ్రామంతోపాటు పరిసర ప్రాంతాల్లోని గ్రామీణులు సైతం ఈ నాటకాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో విచ్చేశారు. అర్థరాత్రి దాటే సరికి గ్రామీణులంతా నాటక వీక్షణలో లీనమై ఉండగా అదును కోసం కాసుకున్న దొంగలు ఏకాలంలో గంగలవాయి పాళ్యం గ్రామంలోని ఎనిమిది ఇళ్లపై మెరుపుదాడి చేసి గుల్ల చేశారు. వివరాల్లోకి వెళితే.. ఆ గ్రామానికి చెందిన దాసేగౌడ్, లక్ష్మినారాయణ, దేవరాజు, గీతమ్మ ఆదెమ్మ, ఆదిలక్ష్మి, లక్ష్మినరసమ్మ పార్వతమ్మలకు చెందిన ఇళ్లలో ఏక కాలంలో దోపిడి దొంగలు దాడి చేసి అందిన కాడికి నగదు సొమ్మును దోచుకెళ్లారు. శుక్రవారం ఉదయం బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అప్రమత్తమైన పోలీసులు గ్రామాన్ని సందర్శించి బాధితుల ఫిర్యాదు మేర 8 ఇళ్లలోనూ సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేంద్రప్ప మాట్లాడుతూ.. లక్ష రూపాయలు విలువ ఏసే బాధితులకు చెందిన సొమ్ములతోపాటు నగదు కూడా అపహరణకు గురైనట్లు ఆయన తెలిపారు.

## 14 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం

### - అనుమతి మాత్రం ఏప్రిల్ నెలలో..నే- ఏపిఓ శివన్న

అగళి, జనవరి 13 ప్రభాతవార్త : మండలంలో వివిధ పంచాయితీల్లో ఉపాధిహామీ పనుల గుర్తింపు కోసం ఇప్పటికే గ్రామ సభలను పూర్తి చేసినట్లు ఏపిఓ శివన్న తెలిపారు. 14 కోట్ల రూపాయల విలువైన పనులను గుర్తించినట్లు తెలిపారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపామని ఏప్రిల్ నెలలో వస్తుందని తెలిపారు. గతంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిన వెంటనే పనులు చేసుకునే వెసులుబాటుండేది. ఒక సంవత్సరం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిన అనంతరం ఆ పనిని మూడు నాలుగేళ్లు చేసుకోవచ్చు. ఇప్పుడు ఆ విధంగా లేదని రెండేళ్లలో పనిని పూర్తి చేయాలన్నారు. ఇందులో రైతుల పొలాలకు రోడ్లు, డకౌట్‌ప్లాంట్స్, బౌండరీ ట్రెంచ్‌లు, ఫారం పాండ్స్, హార్టికల్చర్, ఫ్లోరీ కల్చర్, చెరువుల్లో పూడిక తీత, చెక్‌డ్యాముల పూడిక తీత, కాలువల్లో పూడిక తీత, కుంటల్లో పూడిక తీత, సెరికల్చర్ షెడ్ల నిర్మాణం లాంటి పనులను చేసుకోవచ్చని ఏపిఓ తెలిపారు. గతంలో ఒక్కసారి మంజూరైన పనిని మూడు నాలుగేళ్లకు పూర్తి చేసుకునే వెసులుబాటు ఉండేది, కానీ ఇప్పుడు మాత్రం పని ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేయాలి, లేదంటే ఆ పని రద్దు అవుతుందని వారు తెలిపారు. ఈ పనులన్నీ 2023-24కు సంవత్సరానికి వర్తిస్తాయన్నారు. రేషం షెడ్ల నిర్మాణానికి 12,29,136 రూపాయల అంచనా వ్యయం ఉందని ఇందులో 3 లక్షలు సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఇవ్వగా రైతుల కాంట్రిబూషన్ 6 లక్షలు, మిగిలింది, ఉపాధిహామీ పథకంలో మెటీరియల్ పేమెంట్ పథకం కింద 2,98,978 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇది పెద్ద షెడ్డని, ఇంకోటి 20:30 విస్తీర్ణంలో షెడ్డును కూడా 9,23,535 రూపాయలకు ఇస్తామని, అందులో కూడా ఉపాధిహామీ పథకం సెరికల్చర్, రైతుల వాటా ఉంటుందన్నారు. మెటీరియల్ పేమెంట్ కింద 2,99,981 రూపాయలు సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి 3 లక్షలు, మిగిలింది రైతులు కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాలి. ఇలా ఉపాధిహామీ పథకంలో సెరికల్చర్, ఫ్లోరి కల్చర్, హార్టికల్చర్, కూలీల పూడిక తీత లాంటి పనులకు అధిక ప్రాధాన్యతను ప్రభుత్వం ఇచ్చిందని ఈ అవకాశాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఏపిఓ శివన్న తెలిపారు.

## ఘనంగా ధనుర్మాస పూజలు

అగళి, జనవరి 13 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అగళిలో ధనుర్మాస పూజలను భక్తులు ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా వైశ్యులు కన్యకా పరమేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామిని వివిధ రూపాల్లో రంగురంగు పూలతో అలంకరించి ఘనంగా పూజలు అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాలో పాల్గొన్నారు. మహామంగళ హారతి, పంచామృతాభిషేకం అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.



## వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

### - ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలు తదితర అంశాలపై ఆరా



ల్యాబ్‌లో పరీక్షల గూర్చి తెలుసుకొంటున్న అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్

ఉరవకొండ, జనవరి 13 ప్రభాత వార్త : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలోగల వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శుక్రవారం మధ్యాన్నం అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ తనిఖీ చేశారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్‌తో కలిసి అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌కు వెళ్లిన అసిస్టెంట్ కలెక్టర్ ల్యాబ్‌లో ఎలాంటి పరీక్షలు జరుగుతున్నాయని ఫలితాలను ఎన్నిరోజులకు రైతులకు అందిస్తున్నారన్న విషయాలపై ఆరా తీశారు. అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతోందా సిబ్బంది పనితీరు ఎలా ఉందని తెలుసుకొని రైతులకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పద్మజ, అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏఓ శేకన్న, ఏఓ శశికళ సిబ్బంది ఉన్నారు.

## ఫిబ్రవరి 2న గూళపాళ్యంలో నందీశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన

### - మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను ఆహ్వానించిన ప్రణవానందగిరిస్వామి



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను ఆహ్వానిస్తున్న ప్రణవానందగిరిస్వామి

ఉరవకొండ, జనవరి 13 ప్రభాత వార్త : వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామంలో ఫిబ్రవరి 2న బృహత్ నందీశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను శుక్రవారం లత్తరవం శ్రీక్షేత్రం ఉమామహేశ్వర ఆశ్రమం పీఠాధిపతి ప్రణవానందగిరి స్వామి ఆహ్వానించారు. గ్రామ పెద్దలతో పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి ఈమేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఫిబ్రవరి 2,3,4 తేదీల్లో మూడు రోజులపాటు ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు కొనసాగుతాయని 14 అడుగుల పొడవు, 8 అడుగుల ఎత్తు కల్గిన నందీశ్వరుని విగ్రహాన్ని శివానంద భారతి స్వామి ఆవిష్కరిస్తారని స్వామీజీ వివరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారు

### - జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి



మాట్లాడుతున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి

ధర్మవరం అర్బన్, జనవరి 13 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిరంతరం పోరాటాలను సలుపుతున్నారని, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహాజంచేది లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో వారు మాట్లాడుతూ.. ఇటీవల రణస్థలంలో పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర వెనుకబటాటు, వలసలు గురించి, ప్రభుత్వం మోసాల గురించి నేటి యువతకు వివరించడం జరిగిందన్నారు. ఈ మోసాలను అరికట్టేందుకే జనసేన పార్టీ భవిష్యత్తులో యువతకు చేదోడు వాదోడుగా ఉంటుందని తెలపడం జరనిగిందన్నారు. ప్రభుత్వం చేసే తప్పిదాలను యువతకు తెలియజేయడం తప్పా..? అని వారు ప్రశ్నించారు. పేర్నినాని, అంబటి,రోజా, అమర్‌నాథ్‌లు ముఖ్యమంత్రి తొత్తుల్లా వ్యవహరిస్తున్నారని వారు మండి పడ్డారు. నోటికివచ్చినట్లు మా జనసేన అధినేతపవన్‌కళ్యాణ్‌ను తిడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇటీవల చంద్రబాబునాయుడుని పరామర్శించడానికి పవన్ కళ్యాణ్ వెళ్లడం జరిగిందని, సమయము వస్తే పొత్తు కూడా పెట్టుకుంటామని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి జగన్‌ఓహన్‌రెడ్డి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టుకుండా, వామపక్షాలు, ఇతర పార్టీలపై ఇష్టంమొచ్చినట్లు జీవోలు ఇవ్వడం, పోలీసులను అడ్డు పెట్టుకుని, అక్రమ కేసులు బనాయించడంపై తాము బెదిరేది లేదని తెలిపారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇటీవలే ముస్లింల సమాధులను తొలగించి చదును చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంపై విసుగు చెందారని తెలిపారు. వచ్చే మా ప్రభుత వ్యంలో అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేస్తామని తెలిపారు.

## పాదయాత్ర యువగళం పోస్టర్లు విడుదల చేసిన తెలుగు యువత నాయకులు



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్, జనవరి 13 ప్రభాత వార్త : నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు ఆదేశాల మేరకు శుక్రవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శినారా లోకేష్ ఈ నెల 27వ తేదిన పదయాత్రకు ఇవ్వగలంకి మద్దతుగా సంఘీభావం తెలుపుతూ, తెలుగు యువత నాయకులు ఇవ్వగలం పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్‌చౌదరి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమలేష్, హిందూపురం పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోట వాసుదేవ, నియోజకవర్గ అధ్యక్షులు మధుసూధన్, ఉపాధ్యక్షులు సంగలబాలు, లోకేష్, లింగమయ్య, యుగంధర్లు మాట్లాడుతూ.. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో సైనికుల్లా పనిచేసి, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, హరి, పవన్, గణేష్, చౌదరి, నాగరాజు, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలుదపల్లి నాయకుల చేత ఎస్ఐ కు సన్మానం

అమరాపురం, జనవరి 13 ప్రభాతవార్త : అమరాపురం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకటేశ్వర్లకు ఆలుదపల్లి గ్రామానికి చెందిన నాయకులు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పిఆర్ నరసింహమూర్తి, సర్పంచ్ ఈరన్న, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, ఎంపిటిసి కెంచెప్ప, మాజీ ఉప సర్పంచ్ ముద్దయ్యలు ఎస్ఐను సన్మానించారు.

ఎస్ఐను సన్మానిస్తున్న దృశ్యం →



## కొంకల్లు ఘటనను ఖండించిన తేదేపా నాయకులు



డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న తేదేపా నాయకులు

గుడిబండ, జనవరి 13 ప్రభాత వార్త : మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త హనుమంతరాయప్ప ఇంటి ఆవరణంలో ఉన్న పూల మొక్కలు, అరటి, కొబ్బరి చెట్లను తొలగించడాన్ని మండల తెలుగు దేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ కార్యకర్త హనుమంతరాయప్ప ఇంటి ఆవరణంలో జీవనోపాధి కోసం పెంచుకున్న చెట్లను నిర్దాక్షిణ్యంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమని, ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకుని హనుమంతరాయప్పకు న్యాయం చేయాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని తెలపారు. అలాగే ఈ ఆకృత్యానికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పోలీసు అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, డాక్టర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లక్ష్మినరసప్ప, భీమరాజు, కొంకల్లు గ్రామస్తులు హనుమేష్, రామాంజినేయులు, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## సిసిగిరి వైకాపా సచివాలయ కన్వీనర్లుగా కరేగౌడ సిద్దప్ప



సిద్దప్ప,



కరెగౌడ,



ఆనంద్‌లక్ష్మి

గుడిబండ, జనవరి 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని సిసిగిరి గ్రామ పంచాయితీలో వైఎస్ఆర్ పార్టీ సచివాలయం కన్వీనర్లుగా సిద్దప్ప, కరేగౌడ్, ఆనంద్‌లక్ష్మి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కన్వీనర్లుగా అవకాశం కల్పించిన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, శాసనసభ్యులు తిప్పేస్వామి, సర్పంచు ఎంజారేగౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అలాగే మాపై నమ్మకం ఉంచి ఈ పదవులు ఇచ్చినందుకు వైకాపా పార్టీ కోసం కష్టపడి పని చేసి రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయడం మన ధ్యేయమని తెలిపారు.

## ద్విచక్ర వాహనంలో పడి యువకుడి మృతి



మృతి చెందిన యువకుడు కిషోర్

అగళి, జనవరి 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని నర్సేగౌడన పాళ్యం గ్రామానికి చెందిన కిషోర్(28) రోడ్డుప్రమాదంలో ద్విచక్ర వాహనంలోపడి అక్కడికక్కడే మృతిచెందాడు. బెంగుళూరులో మెడికల్ రెప్‌గా పనిచేస్తూ సంక్రాంతి పండుగ నిమిత్తం ద్విచక్ర వాహనంలో సొంతూరుకి వస్తుండగా కర్ణాటక రాష్ట్రం కొరటిగెర తాలూకా ఊదుగెర వద్ద ద్విచ క్రవాహనానికి అడ్డంగా ఆవు రావడంతో ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిసింది. యువకుడు ఎంతో కష్టపడి చదివి ఉద్యోగ నిమిత్తం బెంగుళూరుకు వెళ్లి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇతని తండ్రి నంజుండప్ప విషయం తెలుసుకున్న మండలంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిషోర్ ఆత్మకు శాంతి చేకూరాలని జడ్పిటిసి ఉమేష్ కోరారు.

## టిడిపి రఫీ నూతన గృహం ప్రవేశానికి హాజరైన సవితమ్మ నాయకులు



గృహ ప్రవేశానికి హాజరైన టిడిపి సవితమ్మ నాయకులు

రొద్దం, జనవరి 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని టిడిపి నాయకులు రఫీ కుటుంబ సభ్యులు నూతన ఇళ్లు నిర్మాణం పూర్తి చేసుకుని శుక్రవారం గృహ ప్రవేశ కార ్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాధవనాయుడు, సోమందేపల్లి మండల కేంద్రానికి చెందిన కుటుంబ సభ్యులు టిడిపి మురళీ సనీయర్ నాయకులు చంద్రమౌళి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి. ఆంజినేయులు, టైలర్ ఆంజినేయులు, జిల్లా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మాజీ ఎంపిపి నరసింహులు, ఉగ్రప్ప, బాబుల్‌రెడ్డి, సమీ కిష్టప్ప, సానిపల్లి గ్రామ కమిటి అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గృహ ప్రవేశానికి ఇచ్చేసిన టిడిపి సవితమ్మ గిఫ్ట్ అందజేసి రఫీ కుటుంబ సభ్యులందరూ నూతన గృహంలో ప్రశాంతంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## 17న నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం

అమరాపురం, జనవరి 13 ప్రభాతవార్త : టిడిపిపార్టీ అధినేత నారాచంద్ర బాబునాయుడు ఆదేశాలమేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోకవర్గ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు మడకశిర యాదవ కళ్యాణమంటపం నందు నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## దేవాదాయశాఖ సలహాదారునికి ఘన సత్కారం



దేవాదాయ సలహాదారున్ని సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త : దేవాదాయ ధర్మాదాయశాఖ ముఖ్య సలహాదారుడు జ్వాలాపురం శ్రీకాంత్‌ను శుక్రవారం ఘనంగా సత్కరించారు. హైకోర్టు ఆదేశాలతో తిరిగి ఆయనను ఆ శాఖ ముఖ్య సలహాదారునిగా కొనసా గించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర బిఎస్ఎస్ఎస్ రాష్ట్ర కార వ్యవర్గసభ్యులు సుధీంద్రనాథ్, కరణం రమణారావు ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. రాష్ట్రంలో బ్రాహ్మణులు, అర్చకుల అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రూప్‌సాగర్, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## 15న టెంకాయల వేలం

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త

గుత్తి పట్టణ శివారులోని బాచుపల్లి సుంకులమ్మతల్లి దేవస్థానంలో టెంకాయలు విక్రయించేందుకు ఈ నెల 15న ఆదివారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు,. ఆసక్తిగల వారు 500 రూపాయల దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం పాడిన వారు 50 శాతం మొత్తాన్ని చెల్లించాలని అదేవిధంగా 25 రూపాయలకు మించి టెంకాయ విక్రయించరాదని వారు తెలిపారు.

## ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్‌గా గుత్తి విద్యార్థులు



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త : వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి అనంత జిల్లా యోగాసానాల పోటీల్లో గుత్తికి చెందిన విద్యార్థులు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్‌గా నిలిచి బంగారు పతకాలు సాధించారు, స్థానిక ఆర్‌కె యోగా సెంటర్‌కు చెందిన ఖ్యాతిరెడ్డి అండర్-14 విభాగంలో, అఖిల్‌సాయిరెడ్డి అండర్-17 విభాగంలో బంగారు పతకాలు సాధించారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన యోగా విద్యార్థుల నడుమ ఈ పోటీ నిర్వహించారు. వీరి విజయం పట్ల శిక్షకుడు రామకృష్ణ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

గుత్తి, జనవరి 13 ప్రభాతవార్త : పట్టణ శివారులోని పులిగుట్ట 11కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా 2 గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం వుంటుందని సహాయ ఇంజనీర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుత్తి మున్సిపాలిటీతో పాటు బసినేపల్లి, వెంగన్నపల్లి, ఊటకల్లు, బేతాపల్లి, కరిడికొండ, ఊబిచెర్ల, బాచుపల్లి గ్రామాల్లో ఉదయం 9 నుండి 11 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం వుంటుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రజకుల బహిరంగ సభను జయప్రదం చేయండి



కరపత్రాలు విడుదల చేస్తున్న రజక సంఘం నాయకులు

కనగానపల్లి, జనవరి 13 ప్రభాతవార్త : ఈ ఎల 22తేదిన రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు రజక సంఘం నాయకులు తెలిపారు. మండల పరిధిలోని తగరకుంట గ్రామంలో శుక్రవారం రజక సంఘం నాయకులు బహిరంగ బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. రజకులు అత్యధికంగా బహిరంగ సభలో పాల్గొని ఎస్సీ సాధన సాధించే దిశగా అడుగు వేయాలని వారు అన్నారు. కార్యక్రమంలోరాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి కమ్మన్న, జిల్లా రజక అధ్యక్షులు ఆలూరు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రంగనాథ్, జిల్లా కార్యదర్శి శివపురం రామన్న, మండల రజకసంఘం నాయకులు వన్నూరప , వెంకటేషులు, తిమ్మరాజు, సిద్దయ్య, రంజిత్‌కుమార్, సూరి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో టిప్పర్ చోరి..!

### -ఇంటి ముందు నిలిపి ఉండగా తీసుకెళ్లిన దొంగలు



చోరీకు గురైన టిప్పర్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక శ్రీ సత్యం ఫిల్లింగ్ స్టేషన్ సమీపంలో ఒక ఇంటి ముందు నిలిపి ఉంచిన రేణిమాకులపల్లి గ్రామవాసి ఓబులేష్‌కు చెందిన దాదాపు 20 లక్షల రూపాయల పైచీలకు విలువచేసే టిప్పర్ (నంబర్: ఏపీ21 డబ్ల్యూ 9583) చోరీకు గురైంది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో దొంగలు టిప్పర్‌ను తీసుకెళ్లినట్లు దాని యజమాని పోలీసులకిచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ప్రభాతవార్త వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ టిప్పర్‌ను దొంగలు ఎక్కడికి తీసుకెళ్లారనే విషయమై విస్తృతంగా గాలింపు నిర్వహిస్తున్నామన్నారు. సీసీ కెమెరాల్లో రికార్డు అయిన ఫుటేజీల ఆధారంగా టిప్పర్ బళ్లారి దాటి హాస్పెట్ రోడ్డులో కనిపించిందని తేలిందని ఆ తరువాత ఎక్కడికెళ్లిందో తెలియడంలేదని చెప్పారు.

## 17, 18 తేదీల్లో రేణిమాకులపల్లిలో మారెమ్మ తల్లి ఊరి దేవర

### - సర్పంచ్ బోయ రామాంజినేయులు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంలో ఈనెల 17, 18 తేదీల్లో జరుగన్న మారెమ్మ తల్లి ఊరి దేవరకు విస్తృతంగా ఏర్పాటు చేయడం జరుగుతోందని గ్రామ సర్పంచ్ బోయ రామాంజినేయులు శుక్రవారం తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో మురుగును తొలగించి వీధులను శుభ్రం చేయడంతోపాటు ప్రధాన రహదారులకు పక్కన పెరిగిన ముళ్ల చెట్లను జేసీబీ సాయంతో తొలగించడం జరుగుతోందన్నారు. ఊరి దేవరకు వివిధ గ్రామాల నుండి కూడా ప్రజలు వస్తుండటంతో వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూస్తున్నామని సర్పంచ్ వివరించారు.

## మధూడి చెరువు వేలం

అగళి, జనవరి 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని మధూడి గ్రామంలో ఉన్న చెరువులో చేపల పెంపకానికి సచివాలయం వద్ద వేలం వేసినట్లు ఈఓఆర్డి పద్మ, కార్యదర్శి ఫణికుమార్ తెలిపారు. గోవిందరాజు అనే వ్యక్తి 1.53 లక్షలకు వేలం పాటను దక్కించుకున్నట్లు కార్యదర్శి తెలిపారు. చెరువులో చేపలను పెంచుకోవచ్చు, చెరువులోకి వచ్చిన చేపలనైనా పట్టుకోవచ్చు. ఈ కార్యక్రమంలో సర్పంచు శివకుమార్, ఎంపిటిసి ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

## పోరుబాట పోస్టర్లు విడుదల చేసిన సీపీఐ నాయకులు

### - జగనన్న ఇళ్ల నిర్మాణాలకు రూ.5లక్షల ఇవ్వాలని డిమాండ్

ఉరవకొండ, జనవరి 13 ప్రభాతవార్త

జగనన్న ఇళ్ల నిర్మాణాలకు 5 లక్షల రూపాయలు కేటాయించి వివిధ సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగనున్న పోరుబాటను జయప్రదం చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు ఎస్.శివన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.కేశవరెడ్డి, తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కె.మనోహన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో వారు పోరుబాట పోస్టర్లను విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు తక్షణమే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 30 వరకు జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో అర్జీలపై సంతకాలు సేకరిస్తామన్నారు. 30న మండలాలు, నియోజకవర్గ కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో బాధితులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 6న సదస్సులు నిర్వహించి జిల్లా కలెక్టర్, రెవిన్యూ అధికారులకు అర్జీలు, వినతిపత్రాలు అందించడం జరుగుతుందన్నారు. 22న విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులతో కలిసి మహాధర్నా జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గోపాల్, నాగరాజు, సీపీఐ మండల కార్యదర్శి మల్లికార్జున, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, విడపనకల్లు కార్యదర్శి రమేష్, స్థానిక నాయకులు మల్లేసి. గణప మల్లికార్జున, మల్లికార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పోరుబాట పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

